విద్యార్థులను తీర్చిదిద్దాల్సింది ఉపాధ్యాయులే

● కార్పొరేటర్ సబీహా బేగం



బాలుడికి మెమెంటో అందజేస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు సామాజిక స్పృహ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో కూడా ప్రవేశం ఉండాలని, పాఠశాలలు వారికి ఆయా అంశాలపై అవగాహన కల్పించేలా బోధన సాగాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం అభిప్రాయపడ్డారు. సోమవారం ఆమె అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్ ఈ-బ్లాక్‌లోని ఓ ప్రైవేటు పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి, వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. స్వతహాగా ఉపాధ్యాయిని అయిన ఆమె చిన్నారుల మనస్తత్వాన్ని బాగా అర్థంచేసుకోగలనని పేర్కొన్నారు. విద్యార్థుల పాఠశాలలో విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలు, కళలు వంటి అంశాల్లో కూడా రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అలాంటప్పుడే నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు తమవంతు పాత్ర పోషించిన వారవుతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, జ్ఞానేశ్వర్, సయద్ రియాజ్, బొల్లు శ్రీనివాసరావు, మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, లక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పట్టించుకోవడం లేదు

● కార్పొరేటర్ నర్సింహ యాదవ్



స్థానికులతో కలిసి పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని, అభివృద్ధి కుంటుపడిందని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అసహనం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని అధికారులకు వినతి పత్రాలు అందజేసినా వారిలో స్పందన లేదని మండిపడ్డారు. ప్రజల కష్టాలు చూసి తన సొంత నిధులతో శ్మశాన వాటికలను శుభ్రం చేసేందుకు నడుం బిగించానని అన్నారు. డివిజన్ పరిధిలోని హస్మత్‌పేటలోని ముస్లీం గ్రేవ్ యార్డులో శుభ్రం చేసే పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ముస్లీం కమ్యూనిటీ అధ్యక్షుడు మీర్ మజాహర్ హుస్సేన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెలగని వీధిదీపాలు.. రాత్రుళ్లు అంధకారమే



గాయత్రీ నగర్ వీధిలో అలముకొన్న అంధకారం

అల్లాపూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రీ నగర్‌లోని పలు వీధుల్లో వీధిదీపాలు వెలగటంలేదు. రాత్రిళ్ల చిమ్మచీకటి అలముకోవటంతో నడిచి వెళ్లేవారికి ఆందోళనకరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. గాయత్రీ నగర్‌లోని ఓ వీధిలో నుంచి తులసీ నగర్ వైపు వెళ్లే వీధిలో గత కొద్ది నెలలుగా వీధి దీపాలు వెలగటం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకట్ల కారణంగా తాగుబోతులు, ఆకతాయిలతో కూడా ప్రమాదం పొంచిఉంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాత్రిళ్ల వీధిదీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా అక్కడక్కడా టైమర్ల 'పనితనం'తో పగలు కూడా వీధిదీపాలు వెలుగుతూ దర్శనమిస్తున్నాయని, సిబ్బంది నిర్లక్ష్యానికి ఇవి నిదర్శనమని కొందరు అంటున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సత్యనారాయణ సతీమణి శోభకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా ఉంటానని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాలానగర్ రాజుకాలనీ నివాసి పీ సత్యనారాయణకు మంజూరైన రూ.60వేల చెక్కును బాలానగర్ వినాయకనగర్‌లోని తన కార్యాలయంలో సత్యనారాయణ సతీమణి పీ శోభకు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, వెంకటేశ్‌గౌడ్ కార్పొరేటర్ ఉన్నారు.

విన్నర్లుగా మహిళా న్యాయవాదుల జట్టు



విన్నర్లుగా నిలిచిన కూకట్‌పల్లి మహిళా న్యాయవాదులు

ఫతేనగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లబాయ్ స్టేడియంలో ఫిబ్రవరి 1, 2 తేదీల్లో జరిగిన మూడో రాష్ట్రస్థాయి మహిళ న్యాయవాదుల క్రీడా పోటీల్లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కబడ్డీ పోటీలో టీం కెప్టెన్ సదాలక్ష్మి, టీం మెంబర్ల జట్టుతో కూకట్‌పల్లి మహిళా న్యాయవాదుల జట్టు ఖమ్మం జట్టుపై ఘన విజయం సాధించి విన్నర్‌గా నిలిచింది. అదేవిధంగా త్రోబాల్, 10 మీటర్ల రన్నింగ్, 30 ఏజ్ త్రోబాల్‌లో ప్రథమ బహుమతులు పొందినట్లు సభ్యులు వివరించారు.

సమాజానికి ఉపకరించే పరిశోధనలను ఎంచుకోండి

రీసెర్చ్ స్కాలర్స్ వర్క్‌షాప్‌లో ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి పిలుపు



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న జేఎన్‌టీయూ మాజీ వీసీ తులసీరాందాస్, ఫొటోలో ఇన్‌చార్జి వీసీ, రిజిస్ట్రార్, ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ తదితరులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): సమాజం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్లకు పరిష్కారం చూపే పరిశోధన అంశాలను ఎంచుకోవాలని జేఎన్‌టీయూ ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్ డాక్టర్ బాలకిష్టారెడ్డి పరిశోధక విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ ఏడాది కొత్తగా పీహెచ్‌డీ అడ్మిషన్ పొందిన రీసెర్చ్ స్కాలర్స్‌కు ఆర్‌అండ్‌డీ విభాగం ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీపై ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. 21వ శతాబ్దంలో ఎదురవుతున్న సవాళ్ల ఏ ఒక్క విభాగానికో పరిమితం కాదని, ఈ నేపథ్యంలో పలు విభాగాల అనుసంధానంతో పరిశోధనలు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ తరహా పరిశోధనల ద్వారా మాత్రమే వినూత్న ఆవిష్కరణలను రూపొందించగలమని చెప్పారు. ఏవియేషన్ వంటి అత్యధికం గా వృద్ధి, అవకాశాలు ఉన్న డొమైన్‌లపై పరిశోధక విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. వన్‌నేషన్.. వన్ సబ్‌క్రిప్షన్ పోర్టల్‌లో 500కు పైగా జర్నల్స్ ఉన్నాయని రీసెర్చ్ స్కాలర్స్ తమ పరిశోధనలను రిఫైన్ చేసుకునేందుకు అవి ఉపకరిస్తాయన్నారు.

నాణ్యమైన ఫలితం వచ్చేదాకా..

జేఎన్‌టీయూ మాజీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ తులసీరాందాస్ మాట్లాడుతూ.. కొత్తగా పీహెచ్‌డీ అడ్మిషన్లు పొందిన అభ్యర్థులు మంచి పరిశోధకులుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. రీసెర్చ్ స్కాలర్స్ నిరంతర అభ్యాసకులుగా ఉండాలని, తమ పరిశోధనల ద్వారా నాణ్యమైన ఫలితం వచ్చేదాకా స్థిరమైన ఆలోచనలు చేయాలన్నారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పరిశోధన ప్రణాళికాబద్ధంగా ఉండాలని అన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవాలనుకునే వారికి జేఎన్‌టీయూ దేవాలయం వంటిదని చెప్పారు. ఆర్‌అండ్‌డీ విభాగం డైరెక్టర్ కామాక్షి ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ ఏడాది నుంచి యూజీసీ మోడల్ కరిక్యులమ్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పలు కేంద్రీయ విశ్వ విద్యాలయాల ఆచార్యులు, నిపుణులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

సరస్వతీ శిశుమందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మెండే రమేష్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం చిన్నారులకు సరస్వతీ దేవి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు చింత వైకుంఠం, చింత రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, పీచార నీలిమారావు, సూరి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

అభివృద్ధి పనుల్లో వేగం పెరగాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీలో అభివృద్ధి పనుల గురించి పార్కులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ మేరకు కార్పొరేటర్ మండడి శ్రీనివాసరావుతో కలిసి ఎన్‌ఆర్‌ఎస్‌ఏ కాలనీ, భగత్‌సింగ్‌నగర్, డైమండ్ ఎస్టేట్స్, ఏడో ఫేజ్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, శ్మశాన వాటికల్లో మౌలిక వసతుల కల్పన గురించి ఆరా తీశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రారంభించిన పనులు ఎందుకు ముందుకు వెళ్లడం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా పనుల్లో వేగం పెంచకపోతే ఎలా అని అధికారులను ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, ప్రజా సమస్యలే ఎజెండాగా తాము పనిచేస్తున్నామని, అధికారులు ఆ విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ శంకర్, ఏఈ సాయిప్రసాద్, జలమండలి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌ఆర్‌పీ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు సాయిబాబు చౌదరి తదితరులు పాల్గొన్నారు.





వైజంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేంద్ర బడ్జెట్‌పై కన్నెర్ర చేసిన కాంగ్రెస్

బాలానగర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. దీనిని నిరసిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుతో సోమవారం సాయంత్రం కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లకార్డులు, బీజేపీ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. బండి రమేష్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలపై సవతి ప్రేమను చూపిస్తోందని, బడ్జెట్‌లో మొండి చేయి చూపించిందని తన ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున పన్నులను దండుకుంటూ కేవలం 42 శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ కపట ప్రేమను ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్లాకులు, డివిజన్ల అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ఎన్‌ఎస్‌యూఐ, ముస్లీం మైనారిటీ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



● చెట్టు నరికిన వ్యక్తికి రూ.14వేలు జరిమానా

కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లో అటవీశాఖ అనుమతులు లేకుండా చెట్టు నరికిన వ్యక్తికి సోమవారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అర్షద్ రూ.14వేలు జరిమానా విధించారు. ఆదివారం బాస్కెట్‌బాల్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆ చెట్టు వల్ల ఆస్తమా సమస్యలు తలెత్తుతున్నాయని నరికేశాడని అన్నారు. మూసాపేట్ సర్కిల్ యూబీడీ అధికారుల ఫిర్యాదు మేరకు చెట్టు నరికిన వ్యక్తికి ఫైన్ వేశారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

ప్రైవేట్ బస్సు ఢీకొని భర్త మృతి.. భార్యకు గాయాలు

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వెళ్తున్న భార్యాభర్తలను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనగా భర్త మృతి చెందాడు. భార్యకు తీవ్రగాయాలయ్యాయి. అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అబిడ్స్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లాలగూడకు చెందిన సంత జసంత ఆమె భర్త ఆడోమ్ క్యారమ్(67) బైక్‌పై బషీర్‌బాగ్ చౌరస్తా మీదుగా అబిడ్స్ ఛాపెల్‌రోడ్డులో వెళ్తుండగా ఆరెంజ్ ట్రావెల్స్‌కు చెందిన (ఎన్‌ఎల్ 01బీ2900) బస్సు అతివేగంగా రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొంది. ఎల్బీస్టేడియం, అగ్రికల్చర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆడోమ్ క్యారమ్ మృతి చెందగా, అతని భార్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుంది. ప్రమాదంపై మృతుడి కుమారుడు క్రిస్టోఫర్ క్యారమ్ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, బస్సును అబిడ్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

ముగ్గురు దొంగల అరెస్ట్

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మహాకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో దుకాణాల షట్టర్‌లు ఎత్తి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యులు గల ముఠాను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. సోమవారం మహాకాళి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ సర్దార్‌సింగ్ కేసు వివరాలను వెల్లడించారు. మహాకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్ బోయిగూడలోని దీపక్ ఇంజనీరింగ్ కంపెనీలో షట్టర్‌ను ఓపెన్ చేసి, లాకర్‌లోని 30 లక్షలా 20 వేల రూపాయలను ఫిబ్రవరి 1 తెల్లవారుజామున దొంగిలించారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న మహాకాళి డివిజన్‌లోని మహాకాళి, రాంగోపాల్‌పేట్, మోండా పోలీసులు తమ సిబ్బందితో ఓ టీమ్‌ను ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజ్, మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్స్ ఆధారంగా చోరీకి పాల్పడ్డ వారి కదలికలను గుర్తించి సికింద్రాబాద్‌లోని సితార లాడ్జీలో ఒక నిందితుడిని పట్టుకొన్నారు. అతడిని విచారించి మిగతా ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.28 లక్షలా 62 వేలను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర భీవండికి చెందిన మురళీధర్ మోహన్‌లాల్‌శర్మ (39), యూపీ జాన్‌పూర్‌కు చెందిన చంద్రభాన్‌పటేల్(39), ఉదయ్ రాజ్‌సింగ్(48)లపై కేసు నమోదు చేశారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

హైదర్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో ఉన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో జరిగింది. ఏపీలోని గుంటూరు ప్రాంతానికి చెందిన కొండ్రు శివకృష్ణ (42) గత ఆరు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. రోడ్డు నంబర్-3లోని సుజిత్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఉద్యోగం కూడా లేకపోవడంతో మానసికంగా కృంగిపోయాడు. ఈనెల 2న మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా నిద్రలేవకపోవడంతో ఆయన రూమ్‌మేట్ రవి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బాచుపల్లిలో ఉంటున్న శ్రీధర్ హాస్టల్‌కు వచ్చి చూడగా అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం 4 గంటలకు చనిపోయాడు. పోస్టుమార్టం చేసి సోమవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎలుకల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

హైదర్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో ఎలుకల మందుతాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో జరిగింది. ఏపీలోని బాపట్ల ప్రాంతానికి చెందిన వెంకటేష్ (42) కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల భార్య రెండో కాన్పుకోసం పుట్టింటికి వెళ్లింది. ఈనెల 1న రాత్రి 7.30 గంటల సమయంలో తనకు ఆరోగ్యం బాగాలేదని, ఎలుకల మందు తాగానని వెంకటేష్ తన తండ్రి మధుసూదన్ రావుకు ఫోన్‌లో చెప్పాడు. వెంటనే సంబంధిత ఇంటి యజమానికి సమాచారం ఇవ్వడంతో మద్యం మత్తులో ఉన్న అతన్ని రాందేవ్‌రావు హాస్పిటల్‌లో అడ్మిట్ చేశాడు. మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.22, గోబి పువ్వు రూ.20, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.35, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.20, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.23, కీర రూ.23, దోసకాయ రూ.21, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.34, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, పచ్చిబఠాణి రూ.40, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.60, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.70, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ప్రజావాణికి 1,975 దరఖాస్తులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 1,975 దరఖాస్తులు వచ్చాయి. డబుల్ బెడ్‌రూమ్‌లు కావాలని 1,279 మంది, రేషన్‌కార్డులకు 563, పింఛన్ల కోసం 33, విద్యాశాఖ సమస్యలపై 7, రెవెన్యూకు 7, పౌరసరఫరాలశాఖకు 7, మైనారిటీశాఖకు 4, వికలాంగులశాఖకు 4, ప్రణాళికశాఖకు 1, జీహెచ్‌ఎంసీకి 2, ఇతర శాఖలకు 68 దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కదివరన్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందజేసిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ వెంకటాచారి, ఆర్డీఓ సాయిరాం, డీఈఓ రోహిణి, డీఎంహెచ్‌ఓ వెంకటి, జిల్లా అధికారులు ఆశన్న, పవన్‌కుమార్, కోటాజీ, ఇలియాజ్ అహ్మద్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం



ప్రజావాణిలో పాల్గొన్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి, తక్షణమే పరిష్కారం చూపాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్ సోమవారం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జడ్సీ లు పాల్గొని వినతులను స్వీకరించారు. మొత్తం 27 ఫిర్యాదులు రాగా అందులో టౌన్‌ప్లానింగ్-11, ఇంజనీరింగ్-7, శానిటేషన్-4 ఉండగా. మిగతా విభాగాలకు వచ్చిన వాటిని కూడా తక్షణమే ఆన్‌లైన్ చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

నేడు కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో వైద్య శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. యశోదా హాస్పిటల్ సహకారంతో బీపీ, జీబీఆర్‌ఎస్, బీఎంఐ, ఈసీజీ, ఐ చెకప్, డెంటల్ చెకప్, జనరల్ ఫిజిషియన్, ఆర్థో, కార్డియాలజీ కన్సల్టేషన్‌లు ఉచితంగా ఉంటాయని పేర్కొన్నారు. న్యాయవాదులతో పాటు కోర్టు పనుల నిమిత్తం వచ్చే వారు కూడా వైద్య సేవలను పొందవచ్చు.



● మహిళా న్యాయవాదుల కబడ్డీ

వాదుల స్పోర్ట్స్ మీట్‌లో కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ తరఫున పాల్గొన్న మహిళా న్యాయవాదులు కబడ్డీలో విజయం సాధించారు. విజేతలకు బార్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

కొనసాగుతున్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్డులోని సెవెన్‌హిల్స్ కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం పద్మావతి గోదా సమేవత వేంకటేశ్వరస్వామి దివ్య తిరుకల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అనంతరం కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈట సత్యనారాయణ, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, కేఆర్‌కే రాజు, రాజేందర్, శ్రీహరి, పద్మ, సాంబ శివారెడ్డి, అప్పిరెడ్డి, కిరణ్‌కుమార్, శివ, సుజాత, భక్తులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

- ఎమ్మెల్యేను కలిసిన ప్రగతినగర్ నూతన కార్యవర్గ సభ్యులు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): నూతన అసోసియేషన్ ప్రతినిధులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. హైదర్‌నగర్ డివిజన్ ప్రగతినగర్ కాలనీ వెల్ఫేర్ నూతన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సోమవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేన కలిసిన వారిలో అసోసియేషన్ నూతన అధ్యక్షుడు తిరుపతిరావు, జనరల్ సెక్రటరీ విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ ప్రేమ్‌రాజు, ట్రెజరర్ రాము, ఎండి ఇబ్రహీం తదితరులున్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం



బాధితుడి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న మార్నెళ్ల శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి మార్నెళ్ల శ్రీనివాసరావు ట్రస్టు తరఫున ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల వెనుక ఉంటున్న సిరాజ్ అనే వ్యక్తికి రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. ప్రస్తుతం అతడికి రోజూ డయాలిసిస్ చేస్తున్నారు. అతడి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న మార్నెళ్ల శ్రీనివాసరావు, చారిటబుల్ ట్రస్టు తరఫున రూ.5000ల చెక్కును సోమవారం బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు.



చెట్టు నరికిన వ్యక్తికి రూ.14వేలు జరిమానా

కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లో అటవీశాఖ అనుమతులు లేకుండా చెట్టు నరికిన వ్యక్తికి సోమవారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అర్షద్ రూ.14వేలు జరిమానా విధించారు. ఆదివారం బాస్కెట్‌బాల్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆ చెట్టు వల్ల ఆస్తమా సమస్యలు తలెత్తుతున్నాయని నరికేశాడని అన్నారు. మూసాపేట్ సర్కిల్ యూబీడీ అధికారుల ఫిర్యాదు మేరకు చెట్టు నరికిన వ్యక్తికి ఫైన్ వేశారు.

- కేపీ హెచ్‌బీ కాలనీ, (ఆంధ్రజ్యోతి)

అనారోగ్యంతో వ్యక్తి మృతి

హైదర్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో ఉన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో జరిగింది. ఏపీలోని గుంటూరు ప్రాంతానికి చెందిన కొండ్రు శివకృష్ణ (42) గత ఆరు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. రోడ్డు నంబర్-3లోని సుజిత్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఉద్యోగం కూడా లేకపోవడంతో మానసికంగా కృంగిపోయాడు. ఈనెల 2న మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా నిద్రలేవకపోవడంతో ఆయన రూమ్‌మేట్ రవి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బాచుపల్లిలో ఉంటున్న శ్రీధర్ హాస్టల్‌కు వచ్చి చూడగా అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం 4 గంటలకు చనిపోయాడు. పోస్టుమార్టం చేసి సోమవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎలుకల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ..

హైదర్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో ఎలుకల మందుతాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో జరిగింది. ఏపీలోని బాపట్ల ప్రాంతానికి చెందిన వెంకటేష్ (42) కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లో నివాసం ఉంటు న్నాడు. ఇటీవల భార్య రెండో కాన్పుకోసం పుట్టింటికి వెళ్లింది. ఈనెల 1న రాత్రి 7.30 గంటల సమయం లో తనకు ఆరోగ్యం బాగాలేదని, ఎలుకల మందు తాగానని వెంకటేష్ తన తండ్రి మధుసూదన్ రావుకు ఫోన్‌లో చెప్పాడు. వెంటనే సంబంధిత ఇంటి యజమానికి సమాచారం ఇవ్వడంతో మద్యం మత్తులో ఉన్న అతన్ని రాందేవ్ రావు హాస్పిటల్‌లో అడ్మిట్ చేశాడు. మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'మెట్రో' కోసం ఎదురుచూపులు

- ట్రాఫిక్ కష్టాలు తీరతాయని ఆశ!
- మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు నిత్యం వాహనాల బారులు



చందానగర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ కష్టాలు తీరతాయని స్థానికులు ఆశిస్తున్నారు. ఆ రైలు రాక కోసం సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా మెట్రో రైలు సేవలు మరింత పొడగింపునకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రెండో విడతలో మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు 13 కిలో మీటర్ల మెట్రో లైన్ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ ప్రతినిధులు డీపీఆర్‌తో పాటు మెట్రో స్టేషన్ల వివరాలను విడుదల చేశారు.

మెట్రో స్టేషన్లు ఇవే..

మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు 10మెట్రో స్టేషన్లను మెట్రో రైలు అధికారులు ఏర్పాటు చేయనున్నారు. మియాపూర్ క్రాస్‌రోడ్డు, ఆల్విన్ చౌరస్తా, మదీనాగూడ, చందానగర్, బీహెచ్‌ఈఎల్ చౌరస్తా, జ్యోతినగర్, బీరంగూడ, ఆర్‌సీ పురం, ఆక్రిశాట్ కాలనీ, పటాన్‌చెరు వరకు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.

13కిలో మీటర్ల వరకు

మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు 13కిలో మీటర్ల వరకు మెట్రో లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. చందానగర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వెనుక ఉన్న అంబేడ్కర్ భవన్ పరిసర ప్రాంతంలో చందానగర్ మెట్రో రైలు స్టేషన్ ఏర్పాటు కానుంది. గతంలోనే ఇక్కడ ఏర్పాటుకు మెట్రో అధికారులు, జీహెచ్‌ఎంసీ అధికారుల మధ్య ఎంఓయూ కూడా జరిగింది. అయితే ఆ తర్వాత ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎటువంటి కదలికా లేకపోవడంతో స్థానికులు నిరుత్సాహానికి గురవుతున్నారు.


ట్రాఫిక్ సమస్యలకు చెక్..

శేరిలింగంపల్లి పరిధిలో మెట్రోరైలు అందుబాటులోకి వస్తే మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు ట్రాఫిక్ సమస్యలు తీరతాయి. చందానగర్, లింగంపల్లి, మదీనాగూడ, తదితర ప్రాంతాల వాసులు దూరప్రాంతాలకు వెళ్లాలంటే మెట్రోరైలు ఎంతో ఉపయోగపడుతుంది. పటాన్‌చెరువు నుంచి హయత్‌నగర్ వరకు 50 మీటర్ల ప్రయాణం ఉండనుంది. మెట్రోలో కేవలం 90 నిమిషాల్లో వెళ్లవచ్చు. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్‌లకు, సికింద్రాబాద్, నాంపల్లి స్టేషన్లకు వెళ్లాలంటే ఎంతో సులభతరంగా ఉంటుంది. జాతీయ రహదారిపై రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌కు చెక్ పెట్టవచ్చు. మియాపూర్ నుంచి లింగంపల్లి వరకు మెట్రో నిర్మాణం పూర్తయితే జాతీయ రహదారి కూడా విశాలంగా మారి ట్రాఫిక్ సమస్య తీరనుంది. దీంతో చందానగర్ రూపురేఖలు మారనున్నాయి.

డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం

జాతీయ రహదారి గంగారం రోడ్డు పక్కన హనుమాన్ మందిరం, పోచ్చమ్మ ఆలయాలు ఉన్నాయి. మత పరమైన కట్టడం ఉండడంతో ఇక్కడ 1.2 కిలోమీటర్లు డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మించనున్నారు. ఈ ఆయాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు.

దూరప్రాంతాల వారికి మేలు



చందానగర్, లింగంపల్లి, మదీనాగూడ, పటాన్‌చెరువు, బీరంగూడ వాసులు ఎంజీబీఎస్, నాంపల్లితో పాటు నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే గంటన్నర సమయం పడుతోంది. మెట్రోలో వెళ్తే తక్కువ సమయంతో గమ్యానికి చేరుకోవచ్చు. నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందిపడే ప్రయాణికులకు మెట్రో సేవలు మరింత ఉపయోగపడుతుంది.

- తాడిబోయిన రామస్వామియాదవ్, లింగంపల్లివాసి

మారనున్న రూపురేఖలు



మెట్రో రైలు నిర్మాణం పూర్తి అయితే స్థానిక ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయి. ఇప్పటికే వివిధ బహుళ వ్యాపార సంస్థల ఏర్పాటుతో మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు ఓ వేడుకాల కనిపిస్తోంది. మెట్రో రైలు రావడంతో విద్యా, వ్యాపార రంగాలు కూడా ఎంతో అభివృద్ధి చెందే ఆస్కారం ఉంటుంది.

- రాఘవేందర్‌రావు, ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ చందానగర్ హుడాకాలనీ

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- శేరిలింగంపల్లిలో పర్యటించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హాఫీజ్‌పేట మైహోం జువెల్స్ వద్ద రోడ్డు పనులను పరిశీలిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

గచ్చిబౌలి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. సోమవారం వెస్ట్‌జోన్ పరిధిలోని నల్లగండ్ల పెద్దచెరువు, గచ్చిబౌలి, హఫీజ్‌పేట డివిజన్లలో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డితో కలిసి మేయర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా శానిటేషన్, డ్రైనేజీ సమస్యలపై దృష్టి సారించి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే వెంటనే నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇప్పటి వరకు 15 డివిజన్లలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించినట్టు తెలిపారు. అందులో భాగంగానే గచ్చిబౌలి, హఫీజ్‌పేట డివిజన్‌లో పర్యటించామని అన్నారు. శానిటేషన్ వంటి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తర్ణ, పార్కుల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నల్లగండ్ల పెద్దచెరువులో గుర్రపుడెక్క, చెత్తా చెదారాన్ని వెంటనే తొలగించాలన్నారు. చెరువు అభివృద్ధికి సీఎస్‌ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాంకీ సంస్థ వ్యర్థాలను తీసుకువెళ్లడం లేదని, వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గచ్చిబౌలి నవోదయ కాలనీ సీవరేజీ వాటర్, సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వచ్చే వరదనీరు నీటి కాల్వ పనులను ఆమె పరిశీలించారు. మేయర్ వెంట కార్పొరేటర్ పూజిత, జగదీశ్వర్‌గౌడ్, జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి, సీఈ భాస్కర్‌రెడ్డి, జోనల్ ఎస్‌సీ శంకర్‌నాయక్, డీసీ ముకుంద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల స్వీకరణ

- శేరిలింగంపల్లి సర్కిల్‌లో 428, కొండాపూర్ డివిజన్‌లో 347 దరఖాస్తులు



దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ హమీద్‌పటేల్


గచ్చిబౌలి,ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): వెస్ట్‌జోన్ పరిధిలోని అన్ని సర్కిల్‌లో ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వెస్ట్‌జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఇందిరమ్మఇళ్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అందు లో భాగంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, వార్డు కార్యాలయాలతోపాటు సర్కిల్ కార్యాలయంలోని సిటిజన్ కౌంటర్‌లో ప్రత్యేకంగా ప్రజా సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఉపకమిషనర్ ముకుందా రెడ్డి తెలిపారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా అర్హులైన వారికి ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కొండాపూర్ డివిజన్‌లోని అంజయ్యనగర్ వార్డు కార్యాలయంలో జరుగుతున్న ప్రజాపాలన కేంద్రాన్ని కార్పొరేటర్ హమీద్‌పటేల్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రేషన్‌కార్డుల కోసం ప్రభుత్వం ప్రకటించిన ప్పుడు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రస్తుతం రేషన్ కార్డు దరఖాస్తులు స్వీకరించడం లేదని తెలిపారు. శేరిలింగంపల్లి సర్కిల్ ఇందిరమ్మ ఇళ్లకోసం 428 దరఖాస్తులు, కొండాపూర్ డివిజన్‌లో 347, గచ్చిబౌలిలో-13, శేరిలింగంపల్లిలో 70దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

ముగ్గురు దొంగల అరెస్ట్

- రూ. 28. 62 లక్షల నగదు స్వాధీనం

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మహాకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో దుకాణాల షట్టర్‌లు ఎత్తి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం మహాకాళి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ సర్దార్‌సింగ్ వివరాలను వెల్లడించారు. మహాకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్ బోయిగూడలోని దీపక్ ఇంజనీరింగ్ కంపెనీలో షట్టర్‌ను ఓపెన్ చేసి, లాకర్‌లోని రూ. 30.20 లక్షల నగదును ఫిబ్రవరి 1 తెల్లవారుజామున దొంగిలించారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న మహాకాళి డివిజన్‌లోని మహాకాళి, రాంగోపాల్‌పేట్, మోండా పోలీసులు తమ సిబ్బందితో ఓ టీమ్‌ను ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజ్, మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్స్ ఆధారంగా చోరీకి పాల్పడ్డ వారి కదలికలను గుర్తించి సికింద్రాబాద్‌లోని సితార లాడ్జీలో ఒక నిందితుడిని పట్టుకొన్నారు. అతడిని విచారించి మిగతా ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.28 లక్షలా 62 వేలను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర భీవండికి చెందిన మురళీధర్ మోహన్‌లాల్‌శర్మ (39), యూపీ జాన్‌పూర్‌కు చెందిన చంద్రభాన్‌పటేల్(39), ఉదయ్ రాజ్‌సింగ్(48)లపై కేసు నమోదు చేశారు.

వీరు గతంలో సికింద్రాబాద్ ప్రాంతంలో టెక్స్‌టైల్ వ్యాపారం చేసేవారని, లాక్‌డౌన్ సమయంలో వీరి వ్యాపారం నష్టపోవడంతో సికింద్రాబాద్ ప్రాంతంలో భారీ నగదు లావాదేవీలు జరుగుతాయని తెలిసి దోపిడీకి ప్లాన్ చేశారు. సులభంగా డబ్బు సంపాదించొచ్చని మురళీధర్ మోహన్‌లాల్‌శర్మ ప్రోత్సహించడంతో చంద్రభాన్ పటేల్, ఉదయ్ రాజ్‌సింగ్ ఈ దోపిడీకి పాల్పడ్డారని తెలిపారు. చోరీ జరిగిన రెండు రోజుల్లోనే ముఠాను పట్టుకున్న మహాకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఎస్ఐలు గంగాధర్, శ్రీవర్ధన్‌లతో పాటు మూడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బందిని ఏసీపీ అభినందించారు.



హోటల్‌లో పాడైన కూరగాయలు, ఆహార పదార్థాలు

హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందాల తనిఖీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కమిషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందాలు నారాయణగూడలోని ఇండియన్ దర్బార్ రెస్టారెంట్‌లో సోమవారం తనిఖీలు నిర్వహించాయి. కిచెన్‌లో అప్రాన్ లేకుండా ఫుడ్ హ్యాండ్లర్లు, ఉడకబెట్టిన కోడిగుడ్లు కాలువల దగ్గర ఎలాంటి మూత లేకుండా ఉంచినట్లు గుర్తించారు. వంటగదిలో బొద్దింకలు, ఫ్రిజ్‌లో పాడైన ఆహార పదార్థాలు, కుళ్లిన టమాటా, పచ్చిమిర్చి, క్యారెట్‌లు గుర్తించడంతో పాటు స్టోర్ రూంలో ఆహారపదార్థాలతో పాటు శానిటరీ వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. ఆహార పదార్థాల నిర్వహణకు సంబంధించిన మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు అందుబాటులో లేవన్నారు. సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడినట్లు గుర్తించడంతో పాటు 2024 మార్చితో గడువుముగిసిన మసాల పౌడర్ - 3ప్యాకెట్లు, జీలకర పోడి-3.5 కిలోలు, పీచ్ ఫ్లేవర్డ్ సిరప్‌లు గుర్తించారు.

లక్డీకపూల్‌లోని హోటల్ అశోకాలో

లక్డీకపూల్‌లోని హోటల్‌లో అశోకాలో తనిఖీలు నిర్వహించిన అధికారులు వంటగది గోడలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. వంటగదిలో బొద్దింకలు, దుర్వాసన రావడం గుర్తించారు. వంటగది రిఫ్రిజిరేటర్‌లో తుప్పుపట్టిన పాత్రలు, తయారుచేసిన వస్తువుల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ వినియోగించినట్లు గుర్తించారు. 140 మందికి పైగా పనిచేస్తునప్పటికీ శిక్షణ పొందిన సూపర్‌వైజర్ లేకపోవడం, గడువు ముగిసిన పలు ఆహారపదార్థాలు గుర్తించారు. నీటి నాణ్యత తెలిపే నివేదికలు లేకపోవడాన్ని గుర్తించి నోటీసులు జారీచేశారు.



ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

హైదర్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలు అందించాలని కార్పొరేటర్ రోజాదేవి అన్నారు. వివేకానందనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీల భాగంగా దరఖాస్తుల స్వీకరించి అందులో 40శాతం మాత్రమే ఎంట్రీలు చేశారని, వాటిలో కేవలం ఒక్క పథకం మాత్రమే ప్రజలకు అందుతున్నదని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించాచు. కార్యక్రమంలో వార్డు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

గచ్చిబౌలి,ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పింఛన్ల కోసం, విద్యుత్ బిల్లుల కోసం, పారిశుద్ధ్యం, ఫాగింగ్, మురుగునీటి కాల్వలు, తాగు నీటి కోసం దరఖాస్తులు వచ్చినట్లు డీసీ ముకుందారెడ్డి పేర్కొన్నారు.



సీసీ కెమెరాలో రికార్డు అయిన యువకుడిపై దాడి దృశ్యం

మద్యం మత్తులో యువకుల వీరంగం

రోడ్డుపై హారన్ ఎందుకు కొడుతున్నారన్న యువకుడిపై దాడి

రాయదుర్గం,ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఆదివారం అర్ధరాత్రి మణికొండలో యువకులు వీరంగం సృష్టించారు. ఆ దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలు రికార్డు కాగా, సోమవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా రోడ్డుపై గొడవకు దిగి వీరంగం చేసిన యువకులను అదుపులోకి తీసుకున్నారు. మూడు స్కూటీలపై 9మంది యువకులు మద్యం మత్తులో రోడ్లపై హారన్‌లు చేస్తు వెళ్తున్నారని, అదేసమయంలో రోడ్డుపక్కన ఓ యువకుడు ఫోన్ మాట్లాడుతుడగా అతనికి దగ్గరగా వెళ్లి బైక్ హారన్ కొట్టారు. దీంతో ఆ యుకుడు దగ్గరకు వచ్చి హారన్‌కొట్టడం ఏమిటని ప్రశ్నించడంతో వెనుకకు వచ్చిన మద్యం మత్తులో ఉన్న యువకులు ఆ యువకుడిని చితకబాదారు. దీంతో ఆ యువకులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

ప్రైవేట్ బస్సు ఢీకొని భర్త మృతి

- భార్యకు తీవ్రగాయాలు

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వెళ్తున్న భార్యాభర్తలను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనగా భర్త మృతి చెందాడు. భార్యకు తీవ్రగాయాలయ్యాయి. అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అబిడ్స్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లాలగూడకు చెందిన సంత జసంత ఆమె భర్త ఆడోమ్ క్యారమ్(67) బైక్‌పై బషీర్‌బాగ్ చౌరస్తా మీదుగా అబిడ్స్ ఛాపెల్‌రోడ్డులో వెళ్తుండగా ఆరెంజ్ ట్రావెల్స్‌కు చెందిన (ఎన్‌ఎల్ 01బీ2900) బస్సు అతివేగంగా రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొంది. ఎల్బీస్టేడియం, అగ్రికల్చర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు వచ్చి భార్యాభర్తలను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆడోమ్ క్యారమ్ మృతి చెందగా, అతని భార్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుంది. సంత జసంత ఛాపెల్‌రోడ్‌లోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హైస్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తుంది. భార్యను స్కూల్‌లో దింపేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంపై మృతుడి కుమారుడు క్రిస్టోఫర్ క్యారమ్ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, బస్సును అబిడ్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తాం

● ఉప కమిషనర్ నర్సింహ



విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేస్తున్న యువకుడు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలని రెండు ఫిర్యాదులు అందినట్టు ఉప కమిషనర్ నర్సింహ తెలిపారు. పట్టణ ప్రణాళికా విభాగంతో పాటు విద్యుత్ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సాధ్యమైనంత త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


టీఎస్ఐఐసీ కాలనీలో పర్యటిస్తున్న డీసీ మల్లారెడ్డి, కార్పొరేటర్ సత్యనారాయణ

టీఎస్ఐఐసీ కాలనీలో డీసీ పర్యటన

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో సోమవారం గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో పాటు పర్యటించి కాలనీ సమస్యలను స్వయంగా తెలుసుకొన్నారు. కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ మౌలిక వసతులపై స్థానికులను అడిగి తెలుసుకొన్నారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేస్తామని వారికి హామీఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చెక్కా సురేష్‌బాబు, జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


కాన్ఫరెన్స్ హాలును ప్రారంభిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

● సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): పోలీసులు జవాబుదారీగా పనిచేసినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. సోమవారం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఏసీపీ కార్యాలయం, సీసీ కెమెరాలు, డీసీపీ మేడ్చల్ కాన్ఫరెన్స్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు కేసులను సకాలంలో పరిష్కరించాలన్నారు. ప్రజలతో అవినాభావ సంబంధాలను మెరుగుపర్చుకోవాలని, అప్పుడే ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ నిజమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం, పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు, మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్, ఏడు పోలీస్‌స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్

అధికారులపై చర్యలు తీసుకోవాలి

దుండిగల్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్, కొంపల్లి మున్సిపల్ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర నాయక్, కృష్ణారెడ్డిలు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపి, ఆయనను శాలువాలతో సన్మానించడం చట్ట విరుద్ధమని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ అన్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ఆయన సోమవారం ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, వినతిపత్రం సమర్పించారు. ఇరువురు కమిషనర్లు నిబంధనలకు విరుద్ధంగా నాయకుడి ఇంటికి వెళ్లి కలవడం సమంజసం కాదన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన అధికారులే ఇలా చేస్తే, ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

మృతి చెందిన భిక్షగాడి మృతదేహం స్వాధీనం


మృతుడు కాసీం

జీడిమెట్ల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతల్‌లో మృతిచెంది పడి ఉన్న ఓ భిక్షగాడి శవాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 45 సంవత్సరాల వయస్సు కలిగిన కాసీం అనే వ్యక్తి స్థానికంగా భిక్షమెత్తుకుని జీవనం సాగిస్తున్నాడు. సోమవారం చింతల్ రిడ్జి టవర్స్ వద్ద మృతి చెంది పడి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి, కేసునమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వీధి కుక్కల స్వైరవిహారం


పద్మానగర్ ఫేజ్-2 రోడ్డులో సంచరిస్తున్న కుక్కలు

భయాందోళనలో ప్రజలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2, బాపునగర్, వాజ్‌పాయినగర్, రామకృష్ణనగర్, బాలిరెడ్డినగర్, చెరుకుపల్లి కాలనీ, అంబేడ్కర్‌నగర్, కల్పన సొసైటీ, ఎన్టీఆర్‌నగర్‌లలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రోడ్లలో తిరుగుతూ అటుగా వెళ్తున్నవారి వెంట పడుతుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కుక్కల భయంతో బయటకు వెళ్లడంలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. పద్మానగర్ ఫేజ్-2 శ్మశాన వాటిక, వాజ్‌పాయినగర్ మొదటి రోడ్డు, గోపయ్యగల్లీతో పాటు బాపునగర్‌లోని 1, 3, 5వ నంబర్ రోడ్లలో ఎక్కువగా సంచరిస్తున్నాయి. వాహనదారులు వీటి భయంతో మరో వీధి నుంచి ప్రయాణిస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నా అధికారులు తగు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని ఆయా కాలనీల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.


బాపునగర్ రోడ్ నంబర్.1లో సంచరిస్తున్న కుక్కలు

చెత్త కుప్పలు తొలగించాలి


శివారెడ్డినగర్ చౌరస్తాలో నిలిచిన మురుగు నీరు

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి శివారెడ్డినగర్‌లోని కమ్యూనిటీ హాల్ వద్ద నిత్యం మురుగునీరు నిలిచిపోతోంది. స్వచ్ఛ ఆటోలు పరిసర ప్రాంతాలకు చెందిన నివాసాల్లో చెత్తను సేకరించకపోవడంతో ప్రజలు చెత్తను రోడ్లపై పడేస్తున్నారని తెలుస్తోంది. ఒక పక్క మురుగు నీరు, మరోపక్క చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. దీంతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యాలకు గురవుతున్నామని కాలనీవాసులు తెలుపుతున్నారు. మురుగునీరు నిలుస్తున్న ప్రాంతంలో కనీసం బ్లీచింగ్ చేయిస్తే ఉపశమనం లభిస్తుందని ప్రజలు సూచిస్తున్నారు. అలాగే పారిశుధ్య విభాగం అధికారులు చెత్త కుప్పలను తొలగించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేట్ బస్సు ఢీకొని భర్త మృతి.. భార్యకు తీవ్రగాయాలు

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వెళ్తున్న భార్యాభర్తలను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనగా భర్త మృతి చెందాడు. భార్యకు తీవ్రగాయాలయ్యాయి. అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 7.30 ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అబిడ్స్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లాలగూడకు చెందిన సంత జసంత ఆమె భర్త ఆడోమ్ క్యారమ్(67) బైక్‌పై బషీర్‌బాగ్ చౌరస్తా మీదుగా అబిడ్స్ ఛాపెల్‌రోడ్డులో వెళ్తుండగా ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు అతివేగంగా రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొంది. ఎల్బీస్టేడియం, అగ్రికల్చర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు వారిని స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆడోమ్ క్యారమ్ మృతి చెందగా, అతని భార్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుంది. సంత జసంత ఛాపెల్‌రోడ్‌లోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హైస్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తుంది. భార్యను స్కూల్‌లో దింపేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుడి కుమారుడు క్రిస్టోఫర్ క్యారమ్ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, బస్సును అబిడ్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.


మదన్‌గౌడ్‌ని సన్మానిస్తున్న కార్మికులు

కార్మికనేతను సన్మానించిన కార్మికులు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని శ్రీనిధి సెక్యూరిటీ ప్రింటింగ్ పరిశ్రమలో వేతన ఒప్పందం జరిగింది. దీంతో కార్మిక నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్‌ను కార్మికులు సోమవారం గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఐక్యమత్యంగా ఉండటం వల్లే ఐదుసార్లు అగ్రిమెంట్ సాధ్యమైందన్నారు. కంపెనీలో కార్మికులకు క్యాంటిన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడంతో కార్మికులంత సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ కార్మికుడు వెంకన్న, జెడ్పీటీసీ మాజీ చైర్మన్ మల్లేష్‌గౌడ్, లీఫార్మా జనరల్ సెక్రెటరీ మోహన్, తెలంగాణ ఉద్యమనేత రమేష్, యువ నాయకులు శివగౌడ్, కార్మికనేత సుభాష్, సహదేవ్, అంబదాస్, యోగేష్, మల్లేష్‌లు, కార్మికులు పాల్గొన్నారు.

ముగ్గురు దొంగల అరెస్ట్


నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నగదును ప్రదర్శిస్తున్న ఏసీపీ సర్దార్‌సింగ్

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మహాకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో దుకాణాల షట్టర్‌లు ఎత్తి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యులు గల ముఠాను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. సోమవారం మహాకాళి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ సర్దార్‌సింగ్ కేసు వివరాలను వెల్లడించారు. మహాకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్ బోయిగూడలోని దీపక్ ఇంజనీరింగ్ కంపెనీలో షట్టర్‌ను ఓపెన్ చేసి, లాకర్‌లోని 30 లక్షల 20 వేల రూపాయలను ఫిబ్రవరి 1 తెల్లవారుజామున దొంగిలించారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న మహాకాళి డివిజన్‌లోని మహాకాళి, రాంగోపాల్‌పేట్, మోండా పోలీసులు తమ సిబ్బందితో ఓ టీమ్‌ను ఏర్పాటు చేశారు.

సీసీ పుటేజ్, మొబైల్ నెట్‌వర్క్, సిగ్నల్స్ ఆధారంగా చోరీకి పాల్పడ్డ వారి కదలికలను గుర్తించి సికింద్రాబాద్‌లోని సితార లాడ్జీలో ఒక నిందితుడిని పట్టుకొన్నారు. అతడిని విచారించి మిగతా ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.28 లక్షలా 62 వేలను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర భీవండికి చెందిన మురళీధర్ మోహన్ లాల్‌శర్మ (39), యూపీ జాన్‌పూర్‌కు చెందిన చంద్రభాన్‌పటేల్(39), ఉదయ్ రాజ్‌సింగ్(48)లపై కేసు నమోదు చేశారు. వీరు గతంలో సికింద్రాబాద్ ప్రాంతంలో టెక్స్‌టైల్ వ్యాపారం చేసేవారని, లాక్‌డౌన్ సమయంలో వీరి వ్యాపారం నష్టపోవడంతో సికింద్రాబాద్ ప్రాంతంలో భారీ నగదు లావాదేవీలు జరుగుతాయని తెలిసిన దోపిడీకి ప్లాన్ చేశారు. సులభంగా డబ్బు సంపాదించొచ్చని అయిన మురళీధర్ మోహన్‌లాల్‌శర్మ ప్రోత్సహించడంతో చంద్రభాన్ పటేల్, ఉదయ్ రాజ్‌సింగ్ ఈ దోపిడీకి పాల్పడ్డారని తెలిపారు. చోరీ జరిగిన రెండు రోజుల్లోనే ముఠాను పట్టుకున్న మహాకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఎస్ఐలు గంగాధర్, శ్రీవర్ధన్‌లతో పాటు మూడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బందిని ఏసీపీ అభినందించారు.


విద్యార్థులతో ఎస్ మల్లారెడ్డి

పరిశ్రమల్లో విద్యార్థుల అధ్యయన పర్యటన

జీడిమెట్ల, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి) : వాయువ్య రాష్ట్రాల విద్యార్థులు ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పరిశ్రమల అధ్యయన పర్యటనలో భాగంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక పరిశ్రమల్లో, గండి మైసమ్మ టెక్స్‌టైల్ పరిశ్రమలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్, విద్యార్థులు పర్యటించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పరిశ్రమల వ్యవస్థాపకులతో పరిశ్రమలు నడిచే విధి విధానాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పరిశ్రమల యాజమాన్యం పాల్గొన్నారు.

ఆటల హబ్‌గా మారుస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి) : క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి, కుత్బుల్లాపూర్‌ను ఆటల హబ్‌గా మారుస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని సెయింట్ మోసెస్ హైస్కూల్లో కుత్బుల్లాపూర్ మండలం స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరరీ గేమ్స్, స్పోర్ట్స్ మీట్ 2025ను ఎమ్మెల్యే, ఎంఎల్ఆర్ఐటీ కళాశాలల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు అంతే ముఖ్యమని అన్నారు. స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా బెలూన్లను గాలిలోకి వదలడంతో పాటు జాతీయ జెండాను ఆవిష్కరించి, వందన గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమినికుమారి, అసిస్టెంట్ ఎంఈఓ రమేష్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సీహెచ్ మల్లేశం, శివయ్య, నర్సిరెడ్డి, మహేష్, రవికుమార్, గోవర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్‌లో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద గణేష్‌నగర్ అమృతాలయం దశమ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రిక, పోస్టర్‌ను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు,ఆలయ కమిటీ సభ్యులు నర్సింహారెడ్డి, లింగం, భాస్కర్‌గౌడ్, సుదర్శన్‌లు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ బ్రహ్మోత్సవాలు

జీడిమెట్ల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలోని శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరుని కటాక్షంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కే.నరేందర్‌రెడ్డి కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు వేద పారాయణం, అభిషేకం, హావనం, ధ్వజారోహణం నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం జరిగింది. ఈ మహోత్సవంలో స్థానిక కార్పొరేటర్ కే.జగన్, ఐలయ్యగౌడ్, కృష్ణాగౌడ్, ఆర్.వేణుగౌడ్, మన్నేరాజు, జైహింద్, దాసు, సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్‌లోని 191 ఎన్టీఆర్‌నగర్ కాలనీలో ముత్యాలమ్మ తల్లి దేవాలయ 3వ వార్షికోత్సవానికి మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్‌తో కలిసి ఆయన హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుజాత, బీఆర్ఎస్ నాయకుడు సాంబ శివరెడ్డి, చంద్రయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మంజూనాద్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, సభ్యులు రామ్ బ్రహ్మచారి, కాలనీ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.


ఆలయంలో అమ్మవారి పూజల్లో అధికారులు

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీ జలమండలి కార్యాలయం ఆవరణలోని దుర్గామాత ఆలయ 6వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన అభిషేకాలు, హోమం, అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జలమండలి జీఎం అశోక్ సిబ్బందితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ నాయకుల నిరసన


నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న కొలన్ హన్మంత్ రెడ్డి

దుండిగల్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపి, నిధుల కేటాయింపులో అన్యాయం చేసిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. దీనికి నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ కమాన్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసనలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఆర్థికమంత్రి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణపై ఉన్న వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించక, నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ది చేకూరకపోగా, రాష్ట్రం అడిగిన నిధులకే కేటాయింపులు జరుగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం నుంచి తెచ్చిందేమి లేదని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ యువజన నాయకులు బొంగునూరి కిషోర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

దొంగతనాలు చేస్తూ కటకటాల పాలైన యువకులు

● ఓఎల్ఎక్స్‌లో విక్రయానికి పెట్టిన వాహనాలే టార్గెట్
● ఆరు వాహనాలు స్వాధీనం ● ఇద్దరు అరెస్ట్, పరారీలో మరొకరు



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సురేష్ కుమార్

జీడిమెట్ల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): విలాసవంతమైన జీవితం గడపాలని బైక్ దొంగతనాలను ప్రారంభించిన ఇద్దరు యువకులు కటకటాలపాలయ్యారు. మరో యువకుడు పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నాడు. మద్యం తాగుతూ, చెడు వ్యసనాలకు బానిసలైన ముగ్గురు యువకులు ఒక పథకం ప్రకారం ఓఎల్ఎక్స్‌లో అమ్మకానికి పెట్టిన ద్విచక్ర వాహనాలను టెస్ట్ డ్రైవింగ్ పేరుతో తీసుకుని, వాహనదారుల దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ విధంగా వీరు 6 ద్విచక్ర వాహనాలను వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగిలించి విక్రయించారు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కౌసల్య కాలనీలో కే.మహేష్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వాహనం దొంగిలించి దొరికిపోయారు. సోమవారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ కే.సురేష్‌కుమార్ వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లా, రొంపిచెర్ల మండలం, సంతగుడిపాడు గ్రామానికి చెందిన ఒంగోలు రమేష్‌బాబు అలియాస్ వినోద్(27), వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మండలం, ఇంద్రసెడ్ గ్రామానికి చెందిన చంద్రమోలు గుండప్ప అలియాస్ అర్జున్(24), పీ.నర్సింహులు స్నేహితులు. వీరంతా సూరారంలో నివాసముంటున్నారు. రమేష్‌బాబు 2018లో నగరానికి వచ్చి ఒక ట్రాన్స్‌జెండర్‌తో కలిసి ఉంటున్నాడు. బిర్యానీ పాయింట్, మొబైల్ సేల్స్ రిపేర్ సెంటర్ నిర్వహించేవాడు. వ్యాపారంలో నష్టం రావడంతో 2023లో తిరిగి తన స్వంత గ్రామానికి వెళ్లిపోయాడు. తిరిగి గత సంవత్సరం నవంబరులో నగరానికి వచ్చి సూరారంలో ఉంటూ ర్యాపిడోలో పనిచేస్తున్నాడు. ఇతని ఇంటికి ఎదురుగా ఉంటున్న బావ, బావమరుదులైన గుండప్ప, నర్సింహలతో కలిసి దొంగతనాలు చేసి అప్పులు తీర్చుకోవచ్చునని కలలు కన్నారు. ఓఎల్ఎక్స్‌లో వాహనాలు విక్రయానికి పెట్టిన వారిని సంప్రదించి టెస్ట్ డ్రైవింగ్ పేరుతో ఆ వాహనం దొంగిలించి పరారయ్యేవారు. ఈవిధంగా వీరు మియాపూర్, బాచుపల్లి, జగద్గిరిగుట్ట, కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆరు వాహనాలు దొంగిలించారు. చివరకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇచ్చిన ఫిర్యాదుతో వీరిని సోమవారం బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి విచారించారు. వారి నుంచి 4 లక్షల రూపాయల విలువ చేసే ఆరు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు యువకులను రిమాండ్‌కు తరలించారు. నర్సింహ పరారీలో ఉన్నాడు.

పేద విద్యార్థులకు చెక్కులు అందజేత

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి) : క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌సీఎల్ నార్త్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిన పీ నమ్రతకు రూ.10 వేలు, ఇంజనీరింగ్‌లో మంచి ప్రతిభ కనబరిచిన సూర్య అఖిల్‌వర్మకు రూ.20 వేలు, ఉమామహేశ్వరి కాలనీకి చెందిన ఒంటరి మహిళ నాగదేవి ఇద్దరు పిల్లల చదువుల నిమిత్తం రూ.10 వేల చెక్కులను సభ్యులు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు పీ శివాజీరాజు, ప్రధాన కార్యదర్శి నాని, ఉపాధ్యక్షుడు ,చిరంజీవిరాజు, కోశాధికారి భానుకుమార్, సభ్యులు సుధీర్ చైతన్య వర్మ, బంగారురాజు పాల్గొన్నారు.


చెక్కులు అందజేసిన వారితో క్షత్రియ కల్చరల్ అసోసియేషన్


పార్టీ జెండాలతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకే వరాలు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): కేంద్రబడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్లేకార్డులతో షాపూర్‌నగర్ సీపీఎం కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం బడ్జెట్‌ని ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలు బీజేపీకి ఎనిమిది ఎంపీ సీట్లు కట్టబెడితే బడ్జెట్‌లో తెలంగాణను పూర్తిగా విస్మరించి బీజేపీ దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు, ఇప్పుడు ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి మిగతా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, దేవదానం, కే శ్రీను, మల్లారెడ్డి, వీరేష, సైదులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.